
?  !

# చెప్పుకోండి చూద్దాం!


## (సమస్యా పంచకం)

1. పన్నెండులో సగము ఏడు అంటాడు సుధాకర్. ఎలా సాధ్యం?
2. ఒక పెట్టె కొలతలు, పొడవు, వెడల్పు, లోతు వరుసగా 5,4,3 సెంటీమీటర్లు. అయితే 7 సెంటీమీటర్ల పొడవుగల పుల్ల అందులో పడుతుందా?
3. ఓ పళ్ళ దుఖానములో మూడు పళ్ళబుట్టలు అమ్మకానికి ఉన్నాయి. వాటి వివరాలు క్రిందన గమనించండి.

| బుట్ట | పళ్ళ వివరములు | ఖరీదు |
|---|---|---|
| 1. | 2 మామిడి + 3 నారింజ + 4 అరటి పళ్ళు | \$1.45 |
| 2. | 4 మామిడి + 2 నారింజ + 3 అరటి పళ్ళు | \$1.30 |
| 3. | 3 మామిడి + 4 నారింజ + 2 అరటి పళ్ళు | \$1.30 |

అయితే ఒక మామిడి పండు, ఒక నారింజ పండు, ఒక అరటి పండు మాత్రమే నాకు కావలసింది. దయచేసి దాని ఖరీదు త్వరగా చెప్పండి.

4. ఒకసారి వేసవి సెలవులలో అరకు లోయకి ఓ కుటుంబ సభ్యులు అంతా వెళ్ళాలని ప్రయాణమయ్యారు. సందడిగా నున్న ఆ కుటుంబ సభ్యులలో ఒక తాతయ్య, ఒక నాన్నమ్మ, ఇద్దరు నాన్నలు, ఇద్దరు అమ్మలు, నలుగురు పిల్లలు, ఒక మనుమడు, ఇద్దరు మనుమరాళ్ళు, ఒక తమ్ముడు, ఇద్దరు అక్కలు, ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్ళు, ఒక మామగారు, ఒక అత్తగారు, ఒక కోడలు ఉన్నారు. ఇంతకీ ప్రయాణమైనది ఎందరు?
5. క్రింద చూపిన విధముగా 12 అగ్గిపుల్లలను చేర్చి ఒక సమబాహు త్రిభుజము (Equilateral Triangle) తయారు చేయబడింది. మీరు చేయవలసిందల్లా (అ) ఏవైనా 4 పుల్లలని మార్చి రెండు సమబాహు త్రిభుజాలని ఏర్పరచడం. (ఆ) పైన ఏర్పడిన రెండు త్రిభుజాలలో ఏవైనా మరి నాలుగు పుల్లలని మార్చి నాలుగు సమబాహు త్రిభుజాలని ఏర్పరచాలి. ప్రయత్నించండి.



మీ సమాధానములు సెప్టెంబరు 15 లోగా పంపి, మీ పేరును వచ్చే సంచికలో చూసుకోండి. మళ్ళీ అక్టోబరులో పునర్దర్శనం.